- భారత్‌లో భారీగా చైనా ఆక్రమణలు: వాంగ్‌చుక్
- యూఎస్‌లో మరో భారత విద్యార్థి మృతి
- సహజీవన సఖి మనోవర్తికి అర్హురాలే
- పొద్దున్నే బ్రష్ చేసుకోకపోతే పెద్దపేగు క్యాన్సర్
- మహిళలకు బీజేపీ ఇచ్చిన టికెట్లు 16 శాతమే

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




నమస్తే తెలంగాణ 'క్రోధి' నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని 'బతుకమ్మ' ఆదివారం అనుబంధంగా నేటి సంచికతోపాటు అందుకోగలరు.


ఆదివారం SUNDAY 7.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+48 పేజీల క్రోధి నామ సంవత్సర పంచాంగం Pages: 12+4 + 48 PAGES SUNDAY SUPPLIMENT | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 303 ‖ వెల (Price) రూ.8.00

త్రయోదశి

సూర్యోదయం: 6-06, సూర్యాస్తమయం: 6-30. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి ఉదయం 6-54 వరకు, తదుపరి చతుర్దశి రాత్రి 2-22 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర పగలు 12-58 వరకు. వర్జ్యం: రాత్రి 9-29 నుంచి రాత్రి 10-53 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-56 నుంచి సాయంత్రం 6-29 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-50 నుంచి సాయంత్రం 5-40 వరకు. అమృతకాలం: లేదు. మాస శివరాత్రి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




**నేతన్నకు అరిగోస** | ఆత్మహత్యకు పాల్పడిన సిరిపురం లక్ష్మీనారాయణ భార్య వజ్రమ్మను సిరిసిల్ల ప్రభుత్వ దవాఖాన ఆవరణలో ఓదారుస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్

## వస్త్ర పరిశ్రమ సంక్షోభంపై ప్రభుత్వం స్పందించాలి

- ఆత్మహత్యలను రాజకీయ కోణంలో చూడొద్దు
- నేతన్నలకు ఉపాధి చూపాలి: కేటీఆర్
- అధైర్యపడొద్దు.. అండగా ఉన్నానని భరోసా
- లక్ష్మీనారాయణ కుటుంబానికి పరామర్శ
- రూ.50 వేల ఆర్థిక సాయం అందజేత › 3

## వడ్డీతో సహా చెల్లిస్తం

- కార్యకర్తలను వేధిస్తే ఊరుకునేది లేదు › 2
- కేసీఆర్ పొలంబాటతో మంత్రులకు దడ
- రైతులను ఆదుకోవాలంటే ఎదురుదాడా?
- కేసీఆర్‌ను తిడితే కాంగ్రెస్ పాపాలు పోవు
- దేవుడి పేరుతో బీజేపీ రాజకీయాలు: హరీశ్



**రైతన్నకు భరోసా** | సంగారెడ్డి రైతుదీక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ, నాయకులు పట్నం మాణిక్యం, గాలి అనిల్‌కుమార్, దేవీప్రసాద్

## బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు 25 మంది టచ్‌లో

- త్వరలోనే హస్తం గూటికి: ఉత్తమ్
- ఫిరాయింపులను అరికడతామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ
- మరోవైపు ఫిరాయింపులకు ప్రోత్సాహం
- హస్తం పార్టీ ద్వంద్వ నీతిపై విమర్శలు

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): త్వరలోనే 25 మంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతారని ఆ పార్టీ మాజీ పీసీసీ చీఫ్, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. శనివారం గాంధీ భవన్‌లో మీడియా ఎదుట ఈ ప్రకటన చేశారు. ఉత్తమ్ ఫిరాయింపు వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'రాజీనామా చేయకుండా మరో పార్టీలో చేరితో ఆటోమెటిక్‌గా అనర్హత వేటు పడేలా రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో సవరణ తీసుకొస్తాం' అని జాతీయ కాంగ్రెస్ తన మ్యానిఫెస్టోలో కీలక హామీ ఇచ్చింది. అయితే తెలంగాణలో ఆ మ్యానిఫెస్టో విడుదలకుముందే ఆ హామీని తుంగలో తొక్కుతూ మంత్రి ఉత్తమ్ › 2వ పేజీలో



## ఒక్క రైతూ చనిపోలేదు

### ఆత్మహత్యలపై మంత్రి ఉత్తమ్

మా పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదు.. రైతుల ఆత్మహత్యలపై కేసీఆర్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు. తెలంగాణలో ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదు. - ఉత్తమ్

- మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డ రైతు సంఘాలు
- చనిపోయిన వాళ్లు రైతులు కారా? అని నిలదీత
- 209 మంది ఆత్మహత్య చేసుకున్నారన్న బీఆర్‌ఎస్
- జాబితా ఇస్తే సాయం చేస్తామన్న ముఖ్యమంత్రి
- తీరా జాబితా ఇచ్చాక నష్టపరిహారంపై మౌనం
- కాంగ్రెస్ పాలనలో సగటున రోజుకు ఇద్దరు మృతి!
- 15 లక్షల ఎకరాల పంట.. 3 వేల కోట్ల నష్టం !?

హైదరాబాద్, ఏప్రిల్ 6(నమస్తే తెలంగాణ): 'మా పార్టీ అధికారంలోకి వచ్చాక ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదు..' రాష్ట్ర సాగు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వ్యాఖ్యలివి. శనివారం గాంధీభవన్‌లో మీడియా సమావేశం సందర్భంగా రైతు ఆత్మహత్యలపై ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా మంత్రి పైవిధంగా స్పందించారు. కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారంటూ నల్లగొండ పర్యటనలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆరోపించారని విలేకరి ప్రశ్నించగా, మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ 'రైతుల ఆత్మహత్యలపై కేసీఆర్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలు. తెలంగాణలో ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదు' అని జవాబిచ్చారు. అయితే, › 8వ పేజీలో

## ఒక్కరోజే ఇద్దరి ఆత్మహత్య



శ్రీశైలం (30) మహబూబ్‌నగర్ జిల్లా



మహేందర్ (35) మెదక్ జిల్లా

- ఎండిన పంటను చూడలేక మహేందర్ మృతి
- వరుసగా మూడుసార్లు కాలిన మోటర్లు
- రిపేరుకు రుణం.. పంట పెట్టుబడికీ అప్పు
- తీవ్ర మనస్తాపంతో రేకుల షెడ్డులో ఉరి
- 6.5 లక్షల అప్పు తీర్చలేక మరో రైతు కూడా
- మెదక్, పాలమూరు జిల్లాల్లో విషాదం

కండ్లముందే పంటలన్నీ ఎండిపోవట్టే.. బోర్లలో నీళ్లన్నీ ఇంకిపోవట్టే.. బోరుబాయిల్లో మోటర్లన్నీ కాలిపోవట్టే.. రిపేర్లు, పంట పెట్టుబడికి చేసిన అప్పులు పెరిగిపోవట్టే.. ఇంకేం చేస్తం? సర్కారైనా సాయం చేస్తదా? అంటే అదీ లేదాయే. ఇక, మరణమే శరణ్యం అనుకున్నారు ఆ ఇద్దరు యువరైతులు. తీవ్ర మనస్తాపానికి గురై ఉరి కొయ్యకు వేలాడారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతానికి చెందిన బాంచ మహేందర్(35), పాలమూరు జిల్లా మద్దిగట్ల గ్రామంలో కొత్తకుర్వ శ్రీశైలం(30) శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు.

నర్సాపూర్, ఏప్రిల్ 6: నాలుగు బోర్లున్నయ్.. మస్తుగ నీళ్లు పోస్తయని రెండెకరాల్లో పంట వేశాడా రైతు. పెట్టుబడి కోసం అప్పు కూడా తెచ్చాడు. కానీ, లోవోల్టేజీతో మూడు సార్లు మోటర్లు కాలిపోయాయ్.. › 2వ పేజీలో



సిరిపురం లక్ష్మీనారాయణ (ఫైల్)

## సిరిసిల్లలో నేతన్న బలవన్మరణం

### నూలుదారమే ఉరితాడు

- వస్త్ర ఆర్డర్లు లేక, బకాయిలు విడుదలకాక ఆగిన సాంచాలు › 3
- తనతోపాటు భార్య మందులకు రూ.4 వేలు వెచ్చించలేక గోస
- కుటుంబపోషణకూ ఇబ్బందులు

## స్టడీ పర్మిట్లపై కెనడా భారీ కోత

- 2024లో కొత్తవి 3.64 లక్షలకు పరిమితం › 7
- భారత విద్యార్థుల ఆశలపై నీళ్లు

## కనకంబు మోగెనే..!

- 71 వేలు దాటిన తులం ధర
- హైదరాబాద్‌లో రూ.1,310 పెరుగుదల › 12

## ఇంజినీరింగ్‌కు మళ్లీ డిమాండ్

- మారుతున్న ట్రెండ్..
- టీఎస్ ఎప్‌సెట్‌కు రికార్డు దరఖాస్తులు
- ఇప్పటికే 3.41 లక్షలు దాటిన అప్లికేషన్లు
- గత ఏడాదితో పోలిస్తే అదనంగా 21 వేలు › 8

## బ్యాండేజీతో 'బ్యాండే'

- రోగ నిరోధక వ్యవస్థ బలహీనం నుంచి క్యాన్సర్లు, సంతాన సమస్యల వరకు › 7
- భారత్‌లోని 'బ్యాండ్-ఎయిడ్' బ్యాండేజీలోనూ ఈ కెమికల్స్
- తాజా అధ్యయనంలో వెల్లడి


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 51 | 156 | 258 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 178 | 294 |

Conditions Apply.

Issued in the interest of consumers


# జోష్ లేని జాతర

## కాంగ్రెస్ క్యాడర్‌లో నిరుత్సాహం.. జనంలో నిరాసక్తత

- తుక్కుగూడ సభకు పది లక్షల మంది వస్తారని ప్రచారం
- సభా ప్రాంగణం లోపల, బయట కలిపినా లక్షకు మించని జనం
- నేతల ప్రసంగాలతోనూ కార్యకర్తల్లో కనిపించని ఉత్సాహం

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): అధికారంలోకి వచ్చి కనీసం నాలుగు నెలలు కూడా పూర్తి కాలేదు.. జాతీయ పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సహా ముఖ్యమంత్రి, మంత్రులు కొలువుదీరిన సభా ప్రాంగణం.. కాంగ్రెస్ పార్టీకి జాతీయ స్థాయిలో చావో రేవో అన్నట్లుగా మారిన పార్లమెంటు ఎన్నికలు.. వీటన్నింటికీ మించి అసెంబ్లీ ఎన్నికల సమయంలో అచ్చి వచ్చిన వేదిక.. ఇలాంటి కీలక పరిణామాల మధ్య లోక్‌సభ ఎన్నికల ముంగిట కాంగ్రెస్ పార్టీ శనివారం చేపట్టిన జన జాతర ఉసూరు మనిపించింది. పాలనా యంత్రాంగం సహకారంతో కరువు పరిస్థితులను సైతం పక్కనబెట్టి మనసు పెట్టి సభ ఏర్పాట్లు చేసినప్పటికీ అధిష్ఠానం ఆశించిన స్థాయిలో పార్టీ శ్రేణులు, జనం తరలి రాలేదు. ఏకంగా పది లక్షల మందితో జన జాతర సభను గ్రాండ్ సక్సెస్ చేస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కూడా పలుసార్లు ప్రకటించారు. పదిలక్షలన్న చోట కనీసం ఐదు లక్షలైనా వస్తారని రాజకీయ పరిశీలకులు, కాంగ్రెస్ నేతలు ఆశించారు. కానీ అందులో ఐదో వంతు జనం కూడా తరలిరాలేదు. జన జాతరలో చూస్తే మాత్రం సభా ప్రాంగణంలోనే కాదు.. బయట ఉన్న వారిని కలిపినా లెక్క సరిపోవడం లేదని అంటున్నారు. ముఖ్యంగా అసెంబ్లీ › 12వ పేజీలో



తుక్కుగూడలో శనివారం జరిగిన కాంగ్రెస్ జనజాతర సభలో పార్టీ మ్యానిఫెస్టోను ప్రదర్శిస్తున్న రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి

**కార్పొరేట్లకు దోచి పెడుతున్న మోదీ.. రైతులను విస్మరించిన ప్రధాని: రాహుల్** › 8



## మర్లవడ్డ మాదిగ

- కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందని ఆగ్రహం
- ప్రతీకారం తీర్చుకునేందుకు ఎదురుచూపు › 2
- లోక్‌సభ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరిక




ADMISSIONS 2024, NOW OPEN

ENGINEERING
B.Tech (CSE, CSE-AI&ML, ECE, Mech, EEE, & BT) M.Tech

COMMERCE
B.Com (Day/Evening) / B.Com (Hons.) with ACCA / B.Com (Hons.) with CMA

ARCHITECTURE
B.Arch

LAW
BBA, LLB (Hons.) / BA, LLB (Hons.)

PERFORMING ARTS
BA (Hons.)

PHARMACY
B.Pharm / M.Pharm / Pharm.D

DESIGN
Bachelor of Design

RESEARCH
Ph.D / M.Tech by Research

PSYCHOLOGY
B.Sc (Hons.) / M.Sc. Psychology

MANAGEMENT
MBA / BBA (Hons.) in Business Analytics / BBA - General / Sports Management / Hospitality & Event Management

COMPUTER APPLICATIONS
BCA / MCA

EXECUTIVE EDUCATION
Executive M.Tech in Cybersecurity

NURSING
B.Sc (Bachelor of Science)

ECONOMICS
B.Sc (Hons.)

ALLIED HEALTH SCIENCES
B.Sc (Hons) in Cardiac Care Technology, Anaesthesia & Operation Theatre Technology, Medical Radiology & Imaging Technology, Dialysis Therapy Technology, Emergency Medical Technology, Medical Laboratory Technology, Medical Science

PHYSIOTHERAPY
Bachelor of Physiotherapy (BPT)

PESSAT
All India Online Entrance Exam for Admission to PES University

REGISTER TODAY
www.pessat.com

5% of B.Tech seats reserved for students with JEE Main scores

#1 UNIVERSITY IN KARNATAKA
New Universities Under 5 Years, KSURF 2019

PES UNIVERSITY

PESU SCHOLARSHIPS
₹30+ Crore merit scholarships given till date
pes.edu/scholarships

FLEXIBLE CURRICULUM
B.Tech Major/Minor & M.Tech Switch Program
pes.edu/btech

RESEARCH DRIVEN LEARNING
pes.edu/research

INTERNATIONAL INTERNSHIPS
pes.edu/summer

Some leading companies our students are placed at include: Adobe, Amazon, Apple, Netflix, Facebook, Google, Goldman Sachs, Mercedes Benz, Microsoft, Morgan Stanley...

8010 297 297 admissions@pes.edu
100 Feet Ring Road, BSK III Stage
Bengaluru 560085


## పీసీబీకి 'అల్లుడు'!

### ఇంటర్న్‌షిప్ పేరుతో బంధువుకు ఉద్యోగం

- వరంగల్‌లో ఏండ్ల తరబడి కొనసాగిస్తున్న వైనం
- టాస్క్‌ఫోర్స్ విభాగం సీనియర్ ఇంజినీర్ నిర్వాకం
- హైదరాబాద్‌లో మరో అధికారి బంధువు దుమ్మాలు!

హైదరాబాద్, ఏప్రిల్ 6 (నమస్తే తెలంగాణ): తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు (టీఎస్‌పీసీబీ)లో అధికారుల ఇష్టారాజ్యం పెరిగిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోర్డుకు శాశ్వత మెంబర్ సెక్రటరీ లేకపోవడంతో ఉద్యోగులు, సిబ్బందిపై నియంత్రణ లోపించిందనే ప్రచారం జరుగుతున్నది. ఉద్యోగుల నియామకానికి స్పష్టమైన సర్వీస్ రూల్స్ లేక అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో బోర్డు లక్ష్యం దెబ్బతింటుందని పర్యావరణ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సర్వీస్ రూల్స్ విషయంలో ఇప్పటికే శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల మధ్య వివాదం కొనసాగుతున్నది. తాజాగా బోర్డులో టాస్క్‌ఫోర్స్ హెడ్‌గా వ్యవహరిస్తున్న ఒక సీనియర్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్, మరో ఉన్నతాధికారి వ్యవహారాలు అభ్యంతరాలకు దారితీస్తున్నాయి. సీనియర్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ తన మేనల్లుడిని మూడేండ్ల › 2వ పేజీలో



బీజాపూర్ అడవుల్లో జరిగిన ఎదురు కాల్పుల్లో మృతిచెందిన మావోయిస్టు

## మరో ముగ్గురు నక్సల్స్ ఎన్‌కౌంటర్

- తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులో ఎదురుకాల్పులు
- వారంలో మొత్తం 17 మంది మృత్యువాత

### నెత్తుటి బాకీ తీర్చుకుంటం

- బూటకపు ఎన్‌కౌంటర్లకు కాంగ్రెస్ బాధ్యత వహించాలి
- లేఖలో మావోయిస్టు అగ్రనేత ఆజాద్ హెచ్చరిక › 9